




www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

**అనుబంధ సంచిక**

ఆదివారం 22, సెప్టెంబర్ 2024 పేజీలు : 4




# సామాన్య ప్రజలు సంతోషపడేలా పని చేయాలి

- రెవెన్యూ వ్యవస్థలో మార్పు రావాలి..
- ప్రభుత్వ భూములను పరిరక్షించాలి..
- ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారి
- రెవెన్యూ సంఘాల సమావేశంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2లో..

ప్రజాపాలనలో ప్రజలు కేంద్ర బిందువుగా తమ ప్రభుత్వ నిర్ణయాలు, ఆలోచనలు ఉంటాయని వాటిని దృష్టిలో పెట్టుకుని సామాన్య ప్రజలు సంతోషపడేలా రెవెన్యూ శాఖలోని అధికారులు, సిబ్బంది సమిష్టిగా చిత్తశుద్ధితో పని చేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రెవెన్యూ శాఖలోని ఐదు సంఘాలతో శనివారం నాడు సచివాలయంలో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "మీ పని తీరు మరింత మెరుగు పడాలి. గతంలో పని చేసిన విధానం వేరు, ఇప్పుడు వేరు. ఏమైనా ఉంటే పాత వాసనలు పక్కకు పెట్టండి. నిజాయితీ, నిబద్ధతతో పారదర్శకంగా పనిచేయండి. రెవెన్యూ యంత్రాంగం పాజిటివ్ దృక్పథంతో పని చేస్తూ ప్రజల్లో ఒక నమ్మకాన్ని కల్పించాలి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి. మాది ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం. ఎవరిమీద వ్యక్తిగత కోపాలు లేవు. మా తపన అంతా ఈ పేద ప్రజానీకానికి మేలు చేయాలన్నదే. రాబోయే రోజుల్లో రెవెన్యూ వ్యవస్థలో స్పష్టమైన మార్పు కనిపించాలి. ప్రభుత్వానికి రావలసిన ప్రతి రూపాయి రావాల్సిందే,

- ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్)

హైదరాబాద్

## నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన..

**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్) ఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ఆది, సోమవారాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆదివారం ఉదయం 11గంటలకు ఖమ్మం నగరం ఒకటవ డివిజన్‌లోని రైస్ మిల్లు రోడ్డులో, మధ్యాహ్నం 12గంటలకు 59వ డివిజన్ దానవాయిగూడెం రోడ్డు నెంబర్ 8 లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. సాయంత్రం నాలుగున్నర గంటలకు నేలకొండపల్లి మార్కెట్ యార్డులో జరిగే నేలకొండపల్లి మార్కెట్ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవంలో ముఖ్యఅతిథిగా మిగతా2 లో..





2లో..

## ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమన్వయంతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రఘునాధపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పేరెంట్ టీచర్స్ మీటింగ్ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాలలోని ఉపాధ్యాయులు సమన్వయంతో కలసికట్టుగా పనిచేస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రఘునాధపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పేరెంట్, టీచర్స్ మీటింగ్ సమావేశంలో పాల్గొన్నారు.

## కాంస్య పతక విజేతకు ఏఎస్పీ అభినందన

- డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ని. ఎస్.కె అమ్రిన్ ను అభినందించిన భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్
- భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి

2లో




## అవయవదానంలో ఆదర్శ గ్రామంగా ప్రకటించాలి

2లో..



**ఓదెల/ పెద్దపల్లి (అక్షరం న్యూస్):** అవయవ శరీర నేత్ర దానాలు కోసం 24 గంటలు పనిచేస్తూ ఓదెల గ్రామాన్ని అవయవ దానం చేయడం కోసం గ్రామపంచాయతీలో తీర్మానం చేయించిన ఓదెల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ప్రకటించాలని పెద్దపల్లి జిల్లా పాలన అధికారి కోయ హర్షకు వినతి పత్రం ఇచ్చిన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ తోటి సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు అదేవిధంగా జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య కు మరియు జిల్లా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్‌కు కూడా వినతిపత్రం ఇచ్చారు.

# సామాన్య ప్రజలు సంతోషపడేలా పని చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి అంగుళం రావాల్సిందే, గజం భూమి కూడా కబ్జాకు గురి కావొద్దు. ప్రభుత్వ భూములను కాపాడే విషయంలో ఏ మాత్రం రాజీ పడకుండా న్యాయపరంగా గట్టిగా వ్యవహరించాలి. ఈ విషయంలో సరైన సూచనలు, సలహాలు ఇవ్వడానికి వీలుగా సచివాలయంలోని రెవెన్యూ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలో ప్రత్యేకంగా లీగల్ సెల్ ను ఏర్పాటు చేస్తాం. గత ప్రభుత్వం తగిన ప్రత్యామ్నాయాలు సూచించకుండా వీఆర్ఓ, వీఏఓ వ్యవస్థను రద్దు చేయడం వల్ల, గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ వ్యవస్థ లేకుండా పోయిందని, ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి ఉండేలా రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తాం. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ నవీన్ మిత్తల్ పాల్గొన్నారు. తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ శ్రీ వి. లచ్చి రెడ్డి, ట్రెసా అధ్యక్షులు వంగా రవీందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ కే. చంద్ర మోహన్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఏలూరి శ్రీనివాస్, తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ రాములు తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో బదిలీలు అయిన తహసీల్దార్లను పాత స్థానంలోనే కొనసాగించాలని అలాగే ఎమ్మార్వో, ఆర్డీవో పదోన్నతులు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పదోన్నతులు, తహసీల్దార్ల ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు, వాహనాల అద్దె బకాయిలు తదితర అంశాలను ఆయా సంఘాల ప్రతినిధులు మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన రెవెన్యూ చట్టం ముసాయిదాను స్వాగతించారు. అలాగే %బాజూ% కోటా కింద 13 సంవత్సరాల పైబడి సర్వీస్ పూర్తి చేసుకున్న డిప్యూటీ కలెక్టర్లకు ఐఎఎస్ క్యాడర్‌ల కన్ఫర్మేషన్ పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థికేతర సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని మంత్రిగారు హామీ ఇచ్చారు. ఈ నెల 29వ తేదిన రాష్ట్రంలో ఉన్న ఎమ్మార్వో స్థాయి అధికారులతో, అక్టోబర్ 6వ తేదీన ఆర్డీవోలు, అదనపు కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లతో సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు.

## నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన..

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొంటారన్నారు. అలాగే సోమవారం ఉదయం 08.00 గంటల నుంచి ఇల్లందు నియోజకవర్గంలోని ఇల్లందు పట్టణం, ఇల్లందు మండలంలోని ముకుందాపురం, మెడికుంట, ఎల్లందుల్లపాడు, బుగ్గవాగు, బొజ్జాయిగూడెం తదితర గ్రామాల్లో పర్యటిస్తారని తెలిపారు.

ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేస్తారని పేర్కొన్నారు.

కావున స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమన్వయంతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు





(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించడం కోసం ఉపాధ్యాయులు నిరంతరాయంగా కృషి చేస్తున్నారని, పాఠశాలలో జరుగుతున్న అంశాలను ఉపాధ్యాయులు రెగ్యులర్ గా, వాట్సాప్ లేదా డైరీ ద్వారా తల్లిదండ్రులకు సమాచారం అందిస్తారని, పాఠశాలలో ఏం నేర్చుకుంటున్నారో ప్రతి రోజు ఇంటి వద్ద తల్లిదండ్రులు పరిశీలించాలని, ప్రతిరోజు కొంత సమయం ఇంటి వద్ద పిల్లలు చదివే విధంగా చూడాలని కోరారు. ప్రతి రోజు పాఠశాలలో ఇంగ్లీషు, స్పోర్ట్స్ ప్రత్యేక పిరియడ్ ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.పాఠశాలలో నిర్వహించే పేరెంట్, టీచర్స్ మీటింగ్ లకు తల్లిదండ్రులు రెగ్యులర్ గా హాజరుకావాలని, ప్రతి సబ్జెక్టులో తమ పిల్లల పురోగతి వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలు ఏ సబ్జెక్ట్ లో వెనకబడి ఉన్నారు, అందులో పురోగతి సాధించేందుకు తీసుకుంటున్న చర్యలు గురించి సంబంధిత ఉపాధ్యాయులతో చర్చించాలని కలెక్టర్ అన్నారు.పాఠశాలల్లో ఉన్న వసతులను కూడా పేరెంట్, టీచర్స్ మీటింగ్ సందర్భంగా తల్లిదండ్రులు పరిశీలించాలని, పిల్లలకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పాఠశాలల్లో ఉన్న టాయిలెట్స్, తరగతి గదులు మొదలగు వసతులను పరిశీలించాలని, ఏవైనా సూచనలు ఉంటే తెలియజేస్తే వచ్చే పేరెంట్ టీచర్స్ మీటింగ్ నాటికి సవరించే ప్రయత్నం చేస్తామని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు ముందస్తుగా తప్పనిసరిగా విద్యార్థులను రెగ్యులర్ గా పాఠశాలలకు పంపాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో టిఎల్ఎం ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాల బోధన చేస్తున్నామని, ప్రతి విద్యార్థికి పాఠ్యాంశాలు అర్ధమయ్యే విధంగా శ్రద్ధ చూపించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పేరెంట్ టీచర్స్ సమావేశం సందర్భంగా పాఠశాలలో ఉన్న సమస్యలు, ఇతర అంశాలను తల్లిదండ్రుల నుంచి తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలలో అదనపు టాయిలెట్ల నిర్మాణానికి, ఉన్న టాయిలెట్ లు పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, పాఠశాలలోని టాయిలెట్స్, వంట గది , ఆర్.ఓ. ప్లాంట్ గది, కిచెన్ గార్డెన్ లను పరిశీలించారు. ఆర్.ఓ. ప్లాంట్ మరమ్మత్తు పనులు పూర్తి చేసి వెంటనే అందుబాటులోకి తీసుకొని రావాలని సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం పట్ల అప్రమత్తంగా ఉంటూ విధులు పకడ్బందీగా నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**

**- కూసుమంచి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్..**





**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 21( అక్షరంన్యూస్):** ప్రజారోగ్యం పట్ల అప్రమత్తంగా ఉంటూ విధులు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, కూసుమంచి ండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్, విధులకు వైద్యులు, సిబ్బంది సకాలంలో హాజరు కావాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. మండలంలో గర్భిణీ స్త్రీల ఏఎన్సీ రిజిస్ట్రేషన్, ఎన్.సి.డి సర్వే నిర్వహణ, ఫీవర్ సర్వే నిర్వహణ, వైరల్ జ్వరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, తదితర అంశాలను ఆరా తీసిన అదనపు కలెక్టర్ వైద్యాధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా వైద్య అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## అవినీతి ఆరోపణల నేపథ్యంలో మంథని బిల్ కలెక్టర్ సస్పెన్షన్

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్- 21: అక్షరం న్యూస్:** అవినీతి ఆరోపణ నేపథ్యంలో మంథని మున్సిపాల్టీలో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న రాజును సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మంథని పట్టణ నివాసి సయ్యద్ అఫ్రోజ్ హుస్సేన్ సెప్టెంబర్ 19, 2024 నాడు బిల్ కలెక్టర్ రాజు అవినీతికి పాల్పడుతున్నట్లు ఫిర్యాదు చేస్తూ దరఖాస్తు సమర్పించారు. ఇంటి పన్ను 50 వేలు పెండింగ్ ఉన్న నేపథ్యంలో పునః పరిశీలించే అంశంలో బిల్ కలెక్టర్ ను ఫిబ్రవరి 2024 నెలలో సయ్యద్ అఫ్రోజ్ హుస్సేన్ సంప్రదించగా 25 వేల రూపాయలు చెల్లించాలని చెప్పారని, 14 వేల రూపాయల నగదు, ఫోన్ పే ద్వారా 11 వేలు చెల్లించిన తర్వాత ఇంటి పన్ను రసీదు కోరగా, 647 రూపాయలకు మాత్రమే ఇంటి పన్ను రసీదు అందించారని ఫిర్యాదులో సయ్యద్ అఫ్రోజ్ హుస్సేన్ తెలిపారు. సయ్యద్ అఫ్రోజ్ హుస్సేన్ ఫిర్యాదు, అందుబాటులో ఉన్న ఆధారాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్ బిల్ కలెక్టర్ ను సస్పెండ్ చేయాలని నిర్ణయించారు. సస్పెన్షన్ కాలంలో బిల్ కలెక్టర్ మంథని హెడ్ క్వార్టర్ అనుమతి లేకుండా వదిలి వెళ్ళవద్దని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## అవయవదానంలో ఆదర్శ గ్రామంగా ప్రకటించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సదా ఆశయ ఫౌండేషన్ గత 16 సంవత్సరాలు 2008 నుండి అవయవ శరీర దానాలపై చేస్తున్న కృషిని ప్రోత్సహిస్తూ తగిన సహకారం అందించాలని 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా నేత్ర సేకరణ చేయుటకు 108 సిబ్బంది శిక్షణ ఇప్పించాలని అవయవ దానాన్ని చట్టం గా చేసి శ్రీలంక ఫ్రాన్స్ ఆస్ట్రేలియా స్పెయిన్ బ్రెజిల్ స్ఫూర్తితో ఓదెల గ్రామంలో మరణించిన ప్రతి వ్యక్తి నేత్రదానం చేసే విధంగా గ్రామపంచాయతీ తీర్మానం చేయడం ఆదర్శంగా తీసుకొని ఓదెల గ్రామపంచాయతీ ఆదర్శ గ్రామంగా ప్రకటించాలని పెద్దపెల్లి జిల్లాలో ఓదెల మారుమూల మండలమైన 190 నేత్రదానాలు అవయవ శరీర దానం చేసిన ఆదర్శంతో ఆదర్శ గ్రామపంచాయతీగా ప్రకటించాలని ఓదెల గ్రామపంచాయతీలో మరియు సదా ఆశయ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు పర్యావరణ పరిరక్షణ భాగంగా మట్టి వినాయకులు పంపిణీ బట్ట సంచులు పంపిణీ చెట్టు నాటే కార్యక్రమం రక్తదాన శిబిరాలు నిర్వహించి సమాజ హితం కోసం పనిచేస్తున్న ఓదెల గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా ప్రకటించాలని కోరడం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా పలువురు సానుకూలంగా స్పందిస్తూ వారి సమస్యలను తప్పకుండా నెరవేరుస్తామని తెలిపారని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ తో పాటు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ మేరుగు భీష్మాచారి, డాక్టర్ వెంకటేశ్వర్లు,మేరుగు సారంగం, డాక్టర్ కోంద్ర వేణు,క్యాతం మల్లేశం, నిఖిల్ పాల్గొన్నారు.

## కాంస్య పతక విజేతకు ఏఎస్పీ అభినందన

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ సెప్టెంబర్ 21/ అక్షరం న్యూస్ :** ఆగస్టు 31న జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో 74 కేజీల విభాగంలో భద్రాచలం సిటీ స్టైల్ జమ్ కు చెందిన డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ కాంస్య పతకం సాధించడం జరిగింది. ఆగస్టు 7వ తేదీన రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి జావలిన్ త్రో పోటీలలో ఎస్.కె.అమ్రిన్ బంగారు పతకం సాధించింది. ఈ పతకాలు సాధించిన ఇద్దరిని, భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ అభినందించడం జరిగింది. ఎస్.కె.అమ్రిన్ గతంలో జిల్లాస్థాయి జావలిన్ త్రో లో,15 పతకాలు మరియు రాష్ట్రస్థాయిలో 8 పతకాలు సాధించడం జరిగింది. వచ్చే నెల అక్టోబర్ 19 20 తారీకులలో గుంటూరులో జరిగే జాతీయస్థాయి జావలిన్ త్రో పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.ఇటీవల ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో వచ్చిన కాన్స్టేబులల్స్ కి ప్రథమ చికిత్స చేసినందుకు డాక్టర్ ని కూడా ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఏఎస్పీ అంకిత్ కుమార్ మాట్లాడుతూ, క్రీడలు శరీర దారుఢ్యాన్ని ఇవ్వడమే కాకుండా, మానసిక ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, సోదర భావాన్ని స్నేహభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల్లో రాణించి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను పట్టణంలోని,ప్రముఖులు, క్రీడా సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, పట్టణ ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి తదితరులు అభినందించారు.

## అందరినీ కలుపుకొని పోతూ కాంగ్రెస్ బలోపేతానికి చర్యలు

**-దుద్దు ప్రణయ్**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 21 / అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరినీ కలుపుకొని పని చేస్తామని నియోజకవర్గం ఎన్ ఎస్‌యూఐ అధ్యక్షులు దుద్దు ప్రణయ్ అన్నారు. శనివారం ఢిల్లీలో యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బివి శ్రీనివాస్ ను దుద్దు ప్రణయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దుద్దు ప్రణయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అబివృద్ధిలో దూసుకుపోతుందని వివరించారు. అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పాలనలో న్యాయం జరుగుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ పార్టీని ప్రజల్లోకి మరింత ఉత్సాహంతో తీసుకెళ్తానని వివరించారు.

## మేడ్చల్ రూరల్ జిల్లా ఓబీసీ నూతన కమిటి ఎన్నిక

**- దమ్మాయిగూడ లోని తిరుమల గార్డెన్లో నూతన కమిటీ నియామకం**



**అక్షరంన్యూస్:** మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి అనుబంధ సంస్థ ఓ.బి.సి మోర్చా నూతన కమిటీ ఎన్నికను దమ్మెగూడ లోని తిరుమల గార్డెన్స్ లో నిర్వహించారు. ఓ.బి.సి మోర్చా రూరల్ అధ్యక్షులు కావలి మహేందర్ యాదవ్ ఆద్వర్యంలో శనివారం దమ్మాయిగూడ మున్సిపల్ పి ఎస్ రావ్ నగర్ లోని తిరుమల గార్డెన్ లో ఈనూతన కమిటీని ప్రకటించారు. ఈమేరకు నూతనంగా నియామకమైన వారికీ నియామక పత్రాలను మేడ్చల్ బిజెపి రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల్ రెడ్డి, రాష్ట్ర ఓ .బి.సి మోర్చా నాయకులు గొంగళ్ల మహేష్, గుండ్ల ఆంజనేయులు, రామోజీ, శ్రీరాములు, శెంకర్ లతో కలిసి ఓ.బి.సి మోర్చా రూరల్ అధ్యక్షులు కావలి మహేందర్ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మోర్చా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు స్వచ్ఛతపై ప్రతిజ్ఞ



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 21 / అక్షరం న్యూస్ :** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 17 వ వార్డులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కౌన్సిలర్ ఉషారాణి వెల్లడించారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 17 వ వార్డులో మా స్క్రీనింగ్ కార్యక్రమాన్ని తడిపొడి చెత్తలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. కాలనీలో ఉన్న ప్రజలకు వాడుకలో ఉన్న వస్తువులను సేకరించి త్రిబుల్ ఆర్ సెంటర్ కు పంపించారు. అనంతరం మహిళలకు స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. ప్రజలు స్వచ్ఛతకు కృషి చేయాలని స్థానికులు సహకరించాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ మంజుల జవాన్ జనార్దన్ రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ సుధీర్, మహిళ సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంకోసారి కాంగ్రెస్ పార్టీని, నాయకులని విమర్శిస్తే తగిన గుణపాఠం చెపుతాం

**కాంగ్రెస్ పార్టీ ని విమర్శించే స్థాయి ఏనుగు రవీందర్ రెడ్డికి లేదు**
**- నీకు మా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ని విమర్శించే స్థాయి లేదు**
**-కాంగ్రెస్ పార్టీ చొప్పదండి పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్**



**చొప్పదండి/ కరీంనగర్,సెప్టెంబర్ 21( అక్షరం న్యూస్ ):** బిఆర్ఎస్ నాయకులు, జిల్లా మాజీ గ్రంధాలయ ఛైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడిన మాటలను ఖండిస్తూ చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ మాట్లాడుతు ఏనుగు రవీందర్ రెడ్డి నీకు దమ్ముంటే ప్రజల ఓటుతో గెలిచి మాట్లాడు, అధికారాన్ని అడ్డు పెట్టుకొని ఎన్ని అరాచకాలు చేసావో ప్రజలకు తెలుసు నీకు తెలియదా, మీ పార్టీ ఎమ్మెల్యేల లాగ లంచాలు తీసుకొని పరిపాలన చేసేవారు కాదు మా మేడిపల్లి సత్యం, నీతి నిజాయితీతో తనను గెలిపించిన ప్రజల కోసం నిరంతరం కష్టపడి అభివృద్దే ధ్యేయంగా అవినీతి రహిత పాలన చేసేవారు మేడిపల్లి సత్యం అని అన్నారు. మీ కౌసిక్ రెడ్డి రాజకీయం మొదలు పెట్టకముందు మా సత్యం ఉస్మానియాలో ఉద్యమ నాయకుడుగా, పీఎచ్.డీ చేసిన మా ఎమ్మెల్యే సత్యం స్థాయితో మీ కౌశిక్ రెడ్డి స్థాయిని పోల్చుకోవడమా, మీ కౌసిక్ రెడ్డి ఎలా గెలిచాడో ఒక్కసారి గుర్తు తెచ్చుకో, ముందు మీ కౌసిక్ రెడ్డి కి రాజకీయ ఓనమాలు నేర్పించు అని అన్నారు.

భూతులు తిట్టడం, రెచ్చకొట్టడం ఇలాంటి ఫ్యాక్షన్ రాజకీయాలను తెలంగాణలో చేయాలనీ చూస్తే బట్టలు విప్పి బజార్లో నిలబెడతం గుర్తుంచుకో.మీరు ఇంకా అధికారంలో ఉన్నారనే భ్రమలో ఉన్నారు జాగ్రత్త, ఏనుగు రవీందర్ రెడ్డి ఇంకొకసారి మా ఎమ్మెల్యే గురించి నోరు జారితే బడితే పూజ తప్పదు, రాజకీయములలో మచ్చలేని నాయకుడు మా మేడిపల్లి సత్యం, ప్రజల ఓటుతో గెలిచిన వార్డు మెంబెర్ ను కూడా విమర్శించే స్థాయి నీది కాదు గుర్తుంచుకో, మరొక్క సారి మేడిపల్లి సత్యం మీద, కాంగ్రెస్ నేతలపై అనుచిత వాక్యాలు చేస్తే మీకు, మీ నాయకులకు తగిన గుణపాఠం చెపుతాం అని తిరుపతి గౌడ్ అన్నారు.

# మహిళా సమస్యలపై రాజీలేని పోరాటాలు




**- డి సీతాలక్ష్మి ఐద్వా జిల్లా అధ్యక్షురాలు**
**- విజయవంతంగా ముగిసిన ఐద్వా జిల్లా మహాసభలు.**
**- భద్రాచలం నుండి ఐద్వా జిల్లా కమిటీలో ఏడుగురికి స్థానం..**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 21/ అక్షరం న్యూస్ :** దేశంలో రాష్ట్రంలో మహిళలపై రోజురోజు పెరుగుతున్న హింసకు వ్యతిరేకంగా మహిళా సమస్యలపై పోరాటాలే ప్రధాన అజెండాగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడవ మహాసభలు విజయవంతంగా ముగిశాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి స్పష్టం చేశారు. అనేక ప్రజా పోరాటాలకు వేదికైనటువంటి ఉద్యమాల గడ్డ భద్రాచలం పట్టణాల అత్యంత వైభవపేతంగా విప్లవస్ఫూర్తితో జరిగిన ఐద్వా జిల్లా మహాసభలలో మహిళా సమస్యలపై అనేక తీర్మానాలు చేశామని అన్నారు. మహాసభలు విజయవంతానికి భద్రాచలం పట్టణంలో ఎంతోమంది సహోదరులు సోదరీమణులు అన్ని విధాల సహాయ సహకారాలు అందించారని వారందరికీ వారందరికీ ఐద్వా జిల్లా కమిటీ నుండి విప్లవ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. మహిళా సమస్యలను ఎత్తిచూపుతూ పోరాటాలను నిలదీస్తూ సాగిన ర్యాలీకి సైతం పట్టణంలోని ప్రముఖులు సంఘీభావం తెలిపారని ప్రధానంగా రేలా, కోలాట నృత్యకారులు ప్రదర్శన అగ్రభాగాన్ని నిలిచి ఉత్తేజపరిచారని వారికి ఈ సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. ఇదే స్ఫూర్తితో అక్టోబర్ లో కొత్తగూడెం కేంద్రాలను జరిగే ఐదువ రాష్ట్ర మహాసభల సైతం విజయవంతంగా నిర్వహిస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. గుడిలో బడిలో తేడా లేకుండా మహిళలపై జరుగుతున్న దాడులను నిర్మూలించేందుకు కావలసిన పోరాటాలకు రూపకల్పన ఈ మహాసభలు జరిగిందని 200 మంది ప్రతినిధుల సమక్షంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన ఉద్యమ కమిటీని ఎన్నుకున్నామని ఆమె సందర్భంగా అన్నారు.

**జిల్లా కమిటీలో భద్రాచలం నుండి ఏడుగురికి స్థానం**

అనేక పోరాటాలకు కేంద్రమైన భద్రాచలం పట్టణానికి 5వ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీలో మరోసారి సముచిత స్థానం దక్కింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలిగా డి సీతాలక్ష్మిని మహాసభ బృందం ఏకగ్రీవంగా ఎన్నుకోగా జిల్లా ఉపాధ్యక్షురాలుగా నాదెండ్ల లీలావతి సహాయ కార్యదర్శిగా సున్నం గంగా తో పాటు జిల్లా కమిటీ సభ్యులుగా మచ్చ రమాదేవి ఏజే గౌతమి జీవనజ్యోతి ఎర్రం శెట్టి పూర్ణిమ లకు జిల్లా కమిటీలో స్థానం దక్కింది. మహిళా ఉద్యమంలో అగ్రభాగాన ఉండే భద్రాచలం పట్టణానికి సముచిత స్థానం దకడంతో వామపక్ష అభిమానులు అభ్యుదయ భావాలు నూతన కమిటీ సభ్యులను అభినందిస్తున్నారు.

# కష్టంతో కాదు.. ఇష్టంతో చదవాలి

**- నోడల్ అధికారి సలాం**

**మద్నూర్ / సెప్టెంబర్ 21 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** విద్యార్థులు ఇష్టం తో చదువు అలవాటు చేసుకొని మంచి మార్కులు సాధించాలని కామారెడ్డి జిల్లా ఇంటర్ మీడియాట్ నోడల్ అధికారి షేక్ సలాం తెలిపారు. శనివారం రోజున బిచ్కుంద కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించినటువంటి ఫ్రెషన్ పార్టీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి తెలిపారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నోడల్ అధికారి షేక్ సలాం మద్నూర్, జుక్కల్ కళాశాల లెక్చరర్ల బృందం సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు భక్తి గీతాలు, సాంస్కృతిక నూత్యాలు చేయడం జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి నోడల్ అధికారి షేక్ సలాం మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్ల బృందం సభ్యులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రవేటు కళాశాలల కంటే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంచి విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు కళాశాలలో క్రమ శిక్షణ అలవాటు ఏర్పార్చుకోవాలని కోరారు. లెక్చరర్లు క్లాసులలో చెప్పే పాఠ్య పుస్తక జ్ఞానాన్ని ఇష్టం, శ్రద్ధ, అభిరుచి తో పాఠాలు వింటే తొందరగా అర్థం కావడం జరుగుతుందని తెలిపారు. బిచ్కుంద, ఉర్దూ మీడియం, మద్నూర్, జుక్కల్ ప్రభుత్వ కళాశాలలో మంచి అనుభమైన లెక్చరర్ల బృందలు ఉన్నాయని తెలిపారు.

ప్రతి రోజు కళశాలకు అచ్చే అలవాటు ఏర్పార్చుకొని క్రమ శిక్షణ తో విద్యను అర్జించాలని కోరారు. పాఠ్య పుస్తక జ్ఞానం తో పాటు విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఏర్పడే విధంగా పోటీతత్వ లక్షణాలు, ఇంటర్ తరువాత సాధించే





ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్యలు మార్గదర్శలను వ్యక్త పర్చి విద్యార్థులు సులభావంగా లక్ష్యాలను సాధించే విధంగా ప్రణాళిక బద్ధకంగా తీర్చిదిద్దటం జరుగుతుందని తెలిపారు.
విద్యార్థులు తమ యొక్క అమూల్యమైన సమయాన్ని చదువు కొరకు అలవాటు ఏర్పార్చుకోవాలని కోరారు. అతిగా సెల్ ఫోన్ మోజు లో పడి ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకోరాదని తెలిపారు. సెల్ ఫోన్ లను పూర్తిగా దూరం పెట్టి భవిష్యత్తు లక్ష్యాలను గుర్తుకు పెట్టుకొని ప్రణాళిక బద్దంగా చదువులో శ్రమించి మంచి మార్కులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బిచ్కుంద, మద్నూర్, జుక్కల్ లెక్చరర్ల బృందం సభ్యులు శంకర్, శివ కుమార్, సంజీవ్, షాంసన్, నాగరాజ్, లక్ష్మన్, అశోక్, గంగాధర్, సంపాత్, దానంజయ్, నాగరాజ్, బాలాజీ, నాయక్, సత్యం, చంద్ర శేఖర్, సమిత, మహిని, తదితరులు . ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# డిజిటల్ అక్షరాస్యత, సాంకేతిక సాధికారతపై బోధనేతర సిబ్బందికి కార్యశాల

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 21 / అక్షరం న్యూస్ :** సిబిఐటి కళాశాలలో ఎంసీఏ విభాగ ఆధ్వర్యంలో కళాశాలలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి డిజిటల్ అక్షరాస్యత, సాంకేతిక సాధికారతపై రెండు రోజుల వర్క్‌షాపును నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి కళాశాల ఐక్యూ ఎసి డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్ కోటేశ్వర రావు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానం చాలా అవసరమని, నేటి డిజిటల్ వ్యవస్థలో, డిజిటల్ అక్షరాస్యత మన ఉపాధికు, విద్యకు చాలా అవసరం. అందువల్ల డిజిటల్ అక్షరాస్యత, సాంకేతిక సాధికారత చాలా ముఖ్యమన్నారు. అనంతరం నిర్వహణకర్త డాక్టర్ జి ఎన్ఆర్ ప్రసాద్ ప్రాథమిక కంప్యూటర్ వినియోగం, ఇంటర్నెట్ నావిగేషన్, డిజిటల్ ఇంటర్‌ఫేస్‌లను అర్థం చేసుకోవడం చాల అవసరమన్నారు. డిజిటల్ మూలాల నుంచి సమాచారాన్ని కనుగొనడం, మూల్యాంకనం చేయడం, సంశ్లేషణ చేయగల సామర్థ్యం, ??అవిశ్వసనీయ సమాచారం నుంచి విశ్వసనీయతను గుర్తించారు. ఇమెయిల్, సోషల్




మీడియా, ఆన్‌లైన్ సహకార సాధనాలతో సహా వివిధ రకాల డిజిటల్ కమ్యూనికేషన్‌లను అర్థం చేసుకోవడం మరియు సమర్థవంతంగా ఉపయోగించడం, ఆన్‌లైన్ గోప్యత, డిజిటల్ భద్రత, ఫిషింగ్, హ్యాకింగ్ వంటి సైబర్ బెదిరింపుల నుంచి తనను తాను ఎలా రక్షించుకోవాలో తెలుసుకోవడం చాలా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపకులు డాక్టర్ ఎం.రాంచందర్, శ్రీనివాస్, పి రాంబాబు, కొండల్ రెడ్డి, ప్రవీణలు బోధనేతర సిబ్బందికి తరగతులు నిర్వహించారు.

# ఈనెల 28న జాబ్ మేళా నిర్వహణ....

**జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి**

**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 21 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతకు ఎంట్రీ లెవల్ కెరీర్ అవకాశాన్ని అందించడానికి అనేక ప్రసిద్ధ దేశీయ, ఎం.ఎన్.సి. యజమానులు, బ్యాంకింగ్ సేవలు ముందుకు వచ్చాయని, ఇందులో భాగంగా సెప్టెంబర్ 28న స్థానిక ఎస్.ఆర్. అండ్ బి.జీ.ఎన్.ఆర్. డిగ్రీ కళాశాలలో నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారిణి ఎన్. మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

# పిఎసిఎస్ వైస్ చైర్మన్ సస్పెండ్



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) సెప్టెంబర్ 21 :** గత రెండు మూడు సంవత్సరాలుగా పిఎసిఎస్ కంచనపల్లి ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలులో కేంద్రంలో తూకంలో మోసాలకు పాల్పడిన వైస్ చైర్మన్ మూడు ధర్మను సస్పెండ్ చేస్తూ డిసిఒ రాజేందర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం ఉత్తర్వుల్లో తెలిపిన వివరాల ప్రకారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ కంచనపల్లి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. అందులో భాగంగానే మండలం లోని కుసుంబాయి తండాలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల వద్ద నుండి ధాన్యం 41 కేజీలకు బదులు 43 నుండి 45 కేజీల వరకు తూకంలో మోసం చేస్తూ లక్షల టన్నుల్లో కొనుగోలు చేసి రైతుల్ని మోసం చేసిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ మూడు ధర్మపై గతంలో రైతులు ఫిర్యాదు చేయడం జరిగింది. గతంలో దీనిపై వివిధపత్రికల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రంలో తూకంలో భారీ అవినీతి జరిగినట్టు వార్త కథనాలు కదనాలు వెలువడ్డ విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దీనిపై విచారణ చేపట్టిన డిసిఒ రాజేం దర్ రెడ్డి వైస్ చైర్మన్ మూడు ధర్మం విచారించగా అతను పొంతన లేని సమాధానాలు చెప్పడంతో భారీ మొత్తంలో అవినీతి జరిగినట్టు స్పష్టం కావడంతో జిల్లా సహకార సంస్థ అధికారి రాజేందర్ రెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ మూడు ధర్మను సస్పెండ్ చేస్తూ ఈనెల 20న ఉత్తర్వులు జారీ చేసారు. దింతో ఇప్పటికే పిఎసిఎస్ కంచనపల్లి సీఈవో, చైర్మన్, వైస్ చైర్మన్ ముగ్గురు సస్పెండ్ కావడంతో మండలంలో ఈ విషయం చర్చంశనీయంగా మారింది.

# నూతన ఎస్సైగా శివకుమార్



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/సెప్టెంబర్21 (అక్షరం న్యూస్): గంభీరావుపేట పోలీసుస్టేషన సబ్‌ఇన్సపెక్టర్‌గా శివకుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడు తూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామ న్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ రామ్మోహన్ తంగళ్ళపల్లి పోలీసుస్టేషనకు బదిలీపై వెళ్ళారు.

# గుడికి దూరంగా రోడ్డు నిర్మాణం చేయండి

**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 21(అక్షరం న్యూస్):** ఓదెల మండలం ఇందుర్తి గ్రామం లో పోచమ్మ గుడి సమీపం దాకా రోడ్డు నిర్మాణం చేస్తున్నారని దీనివల్ల భక్తులకు ఇబ్బంది కలిగే పరిస్థితులు ఉన్నాయని కొంతమంది గ్రామస్తులు దీన్ని వ్యతిరేకిస్తూ భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా రోడ్డు నిర్మాణం చేపట్టాలని పోచమ్మ గుడి సమీపం వరకు రోడ్డు వేయడం అలా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ఆలయానికి వచ్చే భక్తులకు కూడా ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడుతుందని అందుకోసం ఆర్ అండ్ బి అధికారులు భక్తుల మనోభావాలను దెబ్బతినకుండా గుడికి దూరం నుండి రోడ్డు నిర్మాణం చేపట్టి భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పలువురు గుర్తు చేశారు లేదంటే రోడ్డు నిర్మాణానికి ఇబ్బందులు ఎదురైతే అని హెచ్చరించిన రాసాల వెంకటేష్ జంగా శ్రీనివాస్ దాసరపు రాజు, సిరిసపల్లి రాజయ్య

